సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,23 మే 2024

డిప్యూటీ సీఎం 'కొట్టు'ను కలిసిన ఎంపీ అభ్యర్థి ఉమాబాల

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గూడూరి ఉమాబాల బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయశాఖ మంత్రి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థులను కలవడంలో భాగంగా ఆమె తాడేపల్లిగూడెం వచ్చి కొట్టును కలిశారు. పోలింగ్ సరళి,ఓటింగ్ తీరు తదితర అంశాలపై చర్చించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఓటర్లు సానుకూలంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని వీరు అభిప్రాయపడ్డారు.

చిన్న వెంకన్నకు టీటీడీ దేవస్థానంచే పట్టు వస్త్రాలు సమర్పణ

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: వైశాఖమాస తిరుకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి అమ్మ వార్లుకు ఉత్తరేయము పట్టు వస్త్రాలను స్వామి వారి కళ్యాణం నిమిత్తం తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది ఆలయ ఆఫీసు సిబ్బందికి అందజేశారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు సందర్భముగా టిటిడి దేవస్థానం వారు స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకురావడం సాంప్రదాయగా తీసుకు వస్తారు.

ఓట్ల లెక్కింపుపై ప్రత్యేక దృష్టి

ఏలూరు,మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి జూన్4వతేదిన నిర్వహించే కౌంటింగ్ నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకదృష్టి పెట్టారు. ఈ మేరకు సంబందిత అధికారులకు దిశ, నిర్దేశం చేశారు . మొదటి విడత ర్యాండమైజేషన్,ఆర్ఓలు,ఎ.ఆర్.ఓలకు శిక్షణకార్యక్రమం,పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపైశిక్షణ కార్యక్రమాలసంబంధించి కార్యాచరణ రూపొందించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తంసి.సి. కెమెరాల నిఘా, వీడియో చిత్రీకరణలో కొనసాగనుంది. అదే విధంగావచ్చే నెల 4వ తేదిన వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపునకుపెద్దఎత్తున భద్రత ఏర్పాట్లుచేస్తున్నారు.ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోనిఉంగుటూరుఅసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ బ్లాక్ డ్రాయింగ్ హాల్‌లో,దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి ఎం.బి.ఎ.బ్లాక్‌మొదటి అంతస్తులో, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి సి.ఎస్.ఈ బ్లాక్ రెండో అంతస్తులో, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించిమెకానిక్‌బ్లాక్‌మొదటి అంతస్తులో, చింతలపూడిఅసెంబ్లీనియోజకవర్గానికి సంబందించి మెకానిక్ బ్లాక్ రెండో అంతస్తులో,నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి మెకానిక్ బ్లాక్ రెండో అంతస్తు డ్రాయింగ్ హాల్ లో, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఐ.టి.బ్లాక్ నాలుగో అంతస్తులో ఓట్లలెక్కింపుకార్యక్రమంచేపట్టేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి.

సజావుగా పోస్టల్ బ్యాలెట్,ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశం

భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓటర్ల ఈటిపిబిఎస్ (ఎలక్ట్రానికల్ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్) ఓట్ల లెక్కింపుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌బుధవారంసంబంధిత నియోజక వర్గాల ఆర్వోలకు,ఏఆర్వోలకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఎంతో ముఖ్యమైనదని, పొరపాట్లకు తావులేని విధంగా ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలన్నారు. ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 51 మంది ఏఆర్వోలను ఓట్ల లెక్కింపు విధులకు కేటాయించడం జరిగిందని,9 మంది ఏఆర్వోలు పార్లమెంట్ నియోజకవర్గానికి, 42 మంది ఏఆర్వోలు ఏడు అసెంబ్లీ నియోజవర్గాల విధుల్లో పాల్గొంటారన్నారు.జూన్4వ తేదీ ఉదయం 8గంటలనుండిఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు కంటే ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు. డిక్లరేషన్ వ్యాలీడ్ కాకపోతే పోస్టల్ బ్యాలెట్ ఇన్ వ్యాలీడ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా, గ్రామ సచివాలయాల అధికారి,జిల్లాఎన్నికల శిక్షణ అధికారి కె.సి.హెచ్.అప్పారావు, ఏపి టూరిజం జె.డి,ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు,నరసాపురం ఆర్డీవో,రిటర్నింగ్ అధికారి యం.అచ్యుతఅంబరీష్,భీమవరం ఆర్డీవో,రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు,తణుకు మున్సిపల్ కమీషనరు,రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ,తాడేపల్లిగూడెం ఆర్డీవో,రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, కెఆర్సి డిప్యూటీ కలెక్టరు, పాలకొల్లు నియోజక వర్గ రిటర్నింగు అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా కలెక్టరేటు పరిపాలనా అధికారి పిపాపారావు,ఎలక్షన్స్ సూపరిం టెండెంట్ సి.హెచ్. దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు ,ఏఆర్వోలుగా నియమితులైన తహశీల్దార్లు, యంపిడివోలు, డిప్యూటీ తహశీల్దార్లు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'సూర్య' వార్తకు స్పందన !

కొనసాగుతున్న విచారణ

బండ్ల బోరులో భవన నిర్మాణాలకు ఇసుక ఎక్కడిది..?

వేలేరుపాడు,మేజర్‌న్యూస్ : మండలం లోని బండ్ల బోరు గ్రామంలో గత ఏడాది కాలంగా కొత్త భావనాల నిర్మాణం కొనసాగుతోంది.ఈ నిర్మాణాలకు ఇసుక వాడుతున్న నేపథ్యంలో సంభదిత అధికారులు చట్ట పరంగా పట్టించు కోవడం లేదనేది అర్థమవుతోంది.మండలం లోని షెడ్యూల్డ్ ఏరియాలో కొత్త భవన నిర్మాణం చేపట్ట డానికి ముఖ్యంగా రెవెన్యూ అధికారుల అనుమతి పొందాలి. ఈ నెల 20 న జిల్లా కలెక్టర్ మండలంలో నిర్వహించిన ఇసుక ర్యాపుల తనిఖీకి ముందే ఈ భవన నిర్మాణాలకు సంభందించిన నివేదిక మండల అధికారులు కలెక్టర్ కు సమర్పించడంలో అలసత్వం వహించారని తెలుస్తోంది. కాగా 'సూర్య' దినపత్రికలో ఈ నెల 22 న ప్రచురిత మైన 'జిల్లా కలెక్టర్ సారూ... ఇదిగో ఇసుక గుట్టలు' అనే శీర్షిక పై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పందించి చర్యలు చేపట్టారు. విచారణ కొన సాగుతోంది.ఈ నేపథ్యంలో మండలంలోని భూదేవి పేట,బండ్ల బోరు గ్రామాలలో ఉన్న షెడ్యూల్డ్ భూములలో కొన్ని కొత్త భవనాల నిర్మాణం కొన సాగుతోంది.ఈ భవన నిర్మాణాలకు ఇసుక ఎక్కడి నుండి వచ్చింది అనేది అధికారులు తేల్చాల్సి ఉంది. మెయిన్‌రోడ్డు పక్కనకొత్తభవనాలునిర్మాణంజరుగుతోంది.ఈ విష యంపై సంబంధిత అధికారులుదృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

అనుమతులు లేకుండా కూల్‌డ్రింక్స్ తయారీ

- గడువు తీరిన పానీయాలు : విజిలెన్స్ దాడుల్లో గుర్తింపు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు రీజినల్ విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారి కరణం కుమార్‌కి అనుమతులు లేని కూల్ డ్రింక్స్ తయారు చేస్తునట్లుగా వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం వారి ఆదేశాలమేరకుమండవల్లి మండలంలో కుమూడి గ్రామములో విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. కాగిత రామకృష్ణ అనే వ్యక్తి తయారు చేస్తున్న కూల్ డ్రింక్స్‌ని తనిఖీ చేసి అనధికారికంగా,అనుమతి లేకుండా వాడుచున్న ఎసెన్సు,ఇతర సామిగ్రిని తనిఖీ చేయాగా అతనికికూల్‌డ్రింక్స్‌తయారు చేయడానికి ఏవిధమైన అనుమతులు లేనట్లు,గడువు తీరిన పానీయాలు ఉన్నట్లు గుర్తించారు. వాటికి సంబందించిన నమూనాలు సేకరించి ఫుడ్ పరీక్షాకేంద్రానికిపంపించినట్లువివరించారుతూనిలకలు, కొలతలు కు సంబించించిన అనుమతులు లేనట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈతనికీనందువిజిలెన్సుడిఎస్‌పి ఎస్.వెంకటే శ్వరరావు, విజిలెన్సు ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్,ఫుడ్ సేఫ్టి అధికారి రామరాజు, తూనికలు కొలతలు అధికారి ప్రశాంత్‌వివరించారు.

ఏసీలో చెలరేగిన మంటలు

- సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం

పెంటపాడు,మేజర్ న్యూస్: ఓవైపు ఏ మండే ఎండలు, ఫలితంగా విద్యుత్ ఉపకరణాలు విద్యుత్ ఖాతానికి గురికావడం జరుగుతూనే ఉంది. పెంటపాడు మండలం అలంపురంలో జరిగిన ఒక అగ్నిప్రమాదంలో సుమారురూ.2 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. అగ్నిమాపక అధికారిజీవీరామారావుతెలిపినవివరాలు. మంగళ వారం జి.బాలయ్యకు చెందిన ఇంట్లో ఏసీ నుంచి మంటలు చెలరేగి గది నిండా వ్యాపించాయి. దట్టమైన పగలు వ్యాపించి ఊపిరాడని పరిస్థితి. ఫలితంగాగదిలోనివస్తువులుమంటలకు ఆహు తయ్యాయి. స్థానికుల సమాచారంతో తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని, మంటలు అదుపు చేశారు. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపకాధికారి రామా రావు అంచనా వేశారు.

మానవత్వంతో ఇంటి వద్దనే పెన్షన్ సొమ్ము అందించండి

- వడగాల్పుల్లో వృద్ధులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్ న్యూస్:ఈనెల 1వ తేదీన అందాల్సిన పెన్షన్ సొమ్ము 22 రోజులు గడిచినానేటికీచేతికిఅందలేదని పాలకొల్లు పట్టణ మావుళ్ళ మ్మ పేటకు చెందిన వృద్ధుడు కోరాడ అప్పారావు ఆయనను కార్యాల యంలో కలిసి ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకు, సచివాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపాడు. దీనిపై ఎమ్మెల్యే డా.నిమ్మల రామానాయుడు స్పందించారు. ఎండ తీవ్రత, వడగాల్పులు ఎక్కువగాఉండడంతోఆవృద్ధున్నితన కారులో ఎక్కించుకొని పెన్షన్ అందకపోవడానికి గలకారణంతెలుసుకునేందుకు సచివాలయా నికి వెళ్లారు. స్థానిక ఐసిఐసి బ్యాంకు ఖాతాలో అతనికి సొమ్ము వేసామని సచివాలయ ఉద్యోగిని చెప్పడంతో అక్కడినుంచి బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌తో మాట్లాడగా వాడకం లేని బ్యాంకు ఖాతాలో వేయడం వలన కేవైసీ చేయాలని తెలపడంతో ఎమ్మెల్యే అక్కడే దగ్గరుండి వృద్ధునికి కేవైసీ జరిగేలా పత్రాలు పూర్తి చేయించారు. రెండు రోజుల్లో సొమ్ము చేతికి అందుతుందని బ్యాంక్ అధికారి తెలిపారు. ఆ వృద్ధునికి ఎమ్మెల్యే రామానాయుడు కూల్‌డ్రింక్ తాగించి మోటార్ సైకిల్ పై ఇంటికి పంపించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఎండ తీవ్రత, గాల్పులను దృష్టిలో ఉంచుకుని ఈనెల 22వ తేదీ పెన్షన్ అందని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వమే సొమ్మును డ్రా చేసి సచివాలయ ఉద్యోగులతో ఇంటికి అందజేసే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రం మొత్తం మీద 4 లక్షల మంది,నా నియోజకవర్గంలో 2వేల మందికి ఇంకా సొమ్ము అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ జవహర్ రెడ్డి మానవత్వంతో స్పందించాలని ఎమ్మెల్యే రామానాయుడు కోరారు.

పోలీసుల మాబ్ ఆపరేషన్ డ్రిల్

ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేలా మాబ్ ఆపరేషన్ డ్రిల్‌ను ఏలూరు ఫైర్ స్టేషన్ వద్ద బుధవారం సాయంత్రం ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది. సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది ఏలూరు ఫైర్ స్టేషన్ వద్ద పోలీస్ సిబ్బందితో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా,హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్,ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట,ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూపారాణి,ఏఆర్‌డిఎస్ పి.హరి రావు, ఆర్.ఐపవన్‌కుమార్,అర్.ఎస్.ఐ నరేంద్ర,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీదేవి,భూదేవిల సమేత కొలువై

పెండ్లి కుమారునిగా ముస్తాబైన ద్వారకాధీశుడు

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ద్వారకాధీశుడైన ఆ దేవదేవుడు చిరునవ్వులు వణికిస్తున్న శ్రీదేవి, భూదేవిల సమేత కొలువై పెండ్లి కుమారునిగా ముస్తాబయ్యారు. ఉభయ దేవేరులు నుదుటున కళ్యాణం తిలకం. బుగ్గన చుక్కలతో అలంకారాలు పెండ్లి కుమార్తెలయ్యారు.ఈ సుమనోహర రమణీయ ఘటన ఆవిష్కృతమైన వేళ వీక్షించిన భక్తజనులు పరవశించారు.స్వయం వ్యక్తులుగా చిన్న వెంకన్న కొలువైన ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రంలో బుధవారం రాత్రి ఈ అద్భుత దృశ్యం భక్తులను కనువిందు చేసింది. శ్రీవారి ఆలయ హరిణి మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అర్చకులు,పండితులు,వేద మంత్రో చ్చారణల మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుజనుల గోవింద నామస్మరణల నడుమ జరిగిన ఈ తంతు చూపరుల మదిలో ఆనంద పర్యాయాలు నింపింది.ఆలయ హరిణి మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికను సిబ్బంది మామిడి తోరణాలు,అరటి బోదెల, సుగంధభరిత పుష్పమాలికలతో నయనానం దకరంగా అలంకరించారు. అలాగే ఆలయ పరిసరాలను శోభాయమా నంగా తీర్చిదిద్దారు.వేదికపై ఏర్పాటు చేసిన రజిత సింహాసనంపై శ్రీవారు, అమ్మవార్లు, ఉత్సవమూర్తులను ఏం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం జరిగిన పూజ అధికారుల్లో ఆలయ ఈవో వేంద్ర త్రినాథ రావు పాల్గొని.పూలు, పండ్లను, అందజేశారు .ఈ కార్యక్రమం అనంతరం అర్చకులు పండితులకు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ వేడుకలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా చర్యలను పరిశీలించిన ఐజి,ఎస్‌పి

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజినీ రింగ్ కళాశాలలో ఎన్నికల అనంతరం ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను ఏలూరు రేంజ్ ఐ.జి,జి.వి.జి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి పరిశీలించారు. ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలలో సెక్షన్ 144 సిఆర్‌పిసి,30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లుగా ఐజి వెల్లడించారు. పటిష్టమైన మూడంచెల భద్రత నడుమ బ్యాలట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్స్ 24గంటలు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతోబందోబస్తు విధులుసిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ. ప్రతి స్ట్రాంగ్ రూమ్,పరిసరాలలో సిసి టివి కెమెరాలతో ప్రత్యేక నిఘా, స్ట్రాంగ్ రూమ్‌లవద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏలూరు రేంజ్ ఐ.జి కౌంటింగ్ పక్రియపూర్తయ్యేవరకునిరంతరంఅప్రమత్తంగాఉంటూ సమర్థ వంతంగా విధులు నిర్వర్తించాలని స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో మూడంతస్తులపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

భీమవరం,మేజర్‌న్యూస్ :పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని జేపీ రోడ్ లో గల ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉదయం అదే కాలేజీకి చెందిన ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం సి ఎస్ సి విద్యార్థి మూడంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేశాడు. అతని దగ్గరలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి హుటాహుటిన తీసుకువెళ్లి వైద్యం చేయించినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని కాలేజీ యాజమాన్యం చాలా గోప్యంగా ఉంచారు. ప్రముఖ విద్యాసంస్థ కావడంతో వారికున్న పలుకుబడితో హాస్పిటల్ ఎమ్మెల్సీ సమాచారాన్ని కూడా పోలీసులకు అందకుండా చేశారంటే ఏ స్థాయిలో వాళ్ళు పైరవీలు చేశారో తెలుస్తుంది. ఈ విషయంపై కాలేజీ యాజమాన్యాన్ని వివరణ కోరితే విద్యార్థి మానసిక స్థితి సరిగా లేదంటూ,ముందు రోజు కూడా ఈ విధంగానే ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నం చేశాడు అంటూ, ఇప్పుడు అతని పరిస్థితి నిలకడగానే ఉందంటూ పూర్తి వివరాలు చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ నిజంగా విద్యార్థి మానసిక స్థితి సరిగ్గా లేని పరిస్థితుల్లో తనను తాను గాయపరచుకోవటమే కాకుండా మిగిలిన విద్యార్థులను కూడా హాని కలిగించే స్థితివస్తేదానికిఎవరుబాధ్యులు అవుతారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో కాలేజీ చుట్టుపక్కల మత్తు పదార్థాలు, గంజాయి వంటివి కొంతమంది తెచ్చుకుని సేవిస్తున్నట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి వారు కూడా ఈ విధంగానే అవి దొరకనప్పుడు వింతగా ప్రవర్తిస్తూ మానసిక ఆందోళన చెందుతూ సైక్లాజికల్గా ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ఏదేమైనప్పటికీ తమ కాలేజీ పేరు ప్రతిష్టలు భంగం కలుగుతాయి అని ఈ విధంగా విషయాన్ని కప్పిపెట్టే ప్రయత్నం చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీ తీరుపైవిద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలుఅసహనంవ్యక్తం చేస్తున్నారు.

గ్రంథాలయంలో యోగ,మెడిటేషన్‌పై శిక్షణ

నరసాపురం,మేజర్‌న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణా తరగతుల సందర్భంగా పిల్లలకు కథలు చెప్పడం ,కథలు పుస్తకాలు చదివించడం యోగ మెడిటేషన్ క్లాస్ లు, డ్రాయింగ్, క్రాఫ్ట్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని లైబ్రరీయన్ కె జేఎల్ యస్ కుమారి తెలిపారు. బుధవారం జరిగినకార్యక్రమం సందర్భంగా మెడిటేషన్ పై అవగాహన కల్పించి నట్లు తెలిపారు. జి శ్రీనివాస్, హెచ్ ఎం కే వెంకటేశ్వరరావు ,సుధీర్ మోహన్, సూర్యం బాబు రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొన్నారు.ఈ తరగతులలో విద్యార్థిని విద్యార్థులుపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు పిల్లలందరూ ఈ సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రేడ్ వన్ లైబ్రరీ యన్ కే జే ఎస్ ఎల్ కుమారి కోరారు.

బాల,బాలికల వేసవి విజ్ఞాన శిబిరానికి అపూర్వ స్పందన

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : గత వారం నుండి నిర్వహిస్తున్న బాల బాలికల వేసవి విజ్ఞాన శిబిరానికి ముదినేపల్లి తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరానికి అపూర్వ స్పందన కనిపిస్తోంది. మండలంలోని పలు గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయంలో నిర్వహించే పాటల , ఆటల పోటీలు వ్యాసరచన , స్వతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు , స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై విద్యార్థులు పోటీల్లో ఆసక్తిగా పాల్గొంటున్నారని గ్రంథాలయ అధికారిని ఎం శ్రీదేవి తెలిపారు. విద్యావంతులు,సాహితీవేత్తలు , ఉపాధ్యాయులు ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి : ఎస్సై వెంకట్ కుమార్

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని గ్రామాల ప్రజలు భాగ్యస్వాములు కావాలని ఎస్ఐ డి వెంకట్ కుమార్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. బహిరంగ సభలు , సమావేశాలు , ఆత్మీయ సమావేశాలు నిషేధించినట్లు వీధుల్లో,సెంటర్లో గుంపులుగా ఉండడం చేయరాదన్నారు. గ్రామాల్లో వివాదాలు,ఘర్షణలకు తావు లేకుండా సహకరించాలన్నారు. మైక్ ద్వారా మండలంలో ప్రచారం చేస్తున్నారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలి

- డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : ధర్భగూడెం గ్రామ సచివాలయాన్ని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తాతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సచివాలయం పరిధిలో ప్రజలకు అందుతున్న సేవలపై సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మురుగు నీటి డ్రైన్స్ శుభ్రపర్చాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' నిర్వహించి మలతీయాన్, అబేట్ తదితర క్రిమి సంహారిక మందులను పిచికారీ చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది హాజరు తనిఖీ చేసి సచివాలయం సిబ్బంది ఏకరూపు దుస్తులు విధిగా ధరించాలన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో వెళ్లి ఓవర్ హెడ్ త్రాగునీరు ట్యాంక్ పైకెక్కి పరిశీలించి ప్రతి పదిహేను రోజులకొకసారి విధిగా క్లోరినేషన్ చెయ్యాలని సిబ్బందికి సూచించారు. దోమల నివారణకు అన్ని గ్రామాలలో ఫాగ్గింగ్ జరగాలని అన్నారు.

సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగితే ప్రజలు వ్యాధుల బారిన పడరని,ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి నిఖిల్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆడమ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసత్య సాయి కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

ఏలూరు,మేజర్ న్యూస్: శ్రీసత్యసాయి మంచినీటి పథకం కార్మికులకు వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తున్న శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ మెయింటినెన్స్ వర్కర్స్‌కు బకాయిలు తక్షణం చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి కెఎస్ఎస్ సుబ్బారావులకు వినతిపత్రం అందజేశారు. త్వరలో వేతనాలు చెల్లించడానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ శ్రీసత్య సాయి మంచినీటి పథకం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 4 నియోజకవర్గాలలో సుమారు 180 గ్రామాలకు 5 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు సరఫరా జరుగుతుందన్నారు. ఈ పథకంలో 100 మంది కార్మికులు పనిచేయుచున్నారని, ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు జనవరి నెల నుండి ప్రస్తుత మే నెల వరకు జీతాలు చెల్లించలేదన్నారు. కలెక్టర్, జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి జీతాల చెల్లింపుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినందుకు డేగా ప్రభాకర్ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎం.వి.అర్.ఎస్. ప్రసాద్,ఉపాధ్యక్షులు శ్రీకాంత్, యూనియన్ సభ్యులు టి. భాస్కర్ రావు,ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

పెదవేగి మేజర్ న్యూస్: పెదవేగి మండలం ముండూరు పంచాయతీ బొడ్డువారిగూడెంలో వివాహిత ఉరివేసుకొని చనిపోయి ఉందనే సమాచారం స్థానికులను కలవరపరిచింది. దీనికి సంబంధించిన వివరాలు పెదవేగి ఎస్సై డి.రాజేంద్రప్రసాద్ తెలిపిన ప్రకారం బొడ్డువారిగూడెంలో నివాసం ఉంటున్న బడుగు ధనలక్ష్మి(39) బుధవారం మధ్యాహ్నం తన ఇంటిలో చనిపోయిందన్న స్థానిక సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్నామని, బడుగు ధనలక్ష్మి గంగాధర్ భార్యని తెలిపారు. ఆమె పడి ఉన్న పరిస్థితి చూసి ధనలక్ష్మిది ఆత్మహత్య కాదని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

తాడేపల్లిలో పిఎంఎవై ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:మండలంలోని తాడేపల్లి గ్రామపంచాయతీని బుధవారం కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల నుంచి వచ్చిన అధికారుల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకంలో ఇళ్ల నిర్మాణ పురోగతుని జరుగుతున్న పనితీరుని లబ్ధిదారులకు ఏవిధంగా పథకం చేకూరుతుందో వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు హౌసింగ్ లేఅవుట్ నందు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దానిలో భాగంగా గ్రామపంచాయతీ నుంచి హౌసింగ్ కాలనీలో జరిగిన అభివృద్ధి పనులు రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలపై గ్రామపంచాయతీ సర్పంచ్ పోతుల అన్నవరంని,పంచాయతీ కార్యదర్శిని,సిబ్బందినీ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతుల అన్నవరం మాట్లడుతూ కాలనీ నందు సిమెంట్ రోడ్లు నిర్మాణమునకు,డ్రైనేజీ నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాలనీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన కేంద్ర అధికారిక బృందం అధికారులు అభిషేక్ గుప్తా, ఫాతిమా,అభిషేక్ దీక్షిత్, అపరాజిత్ రావత్,కృష్ణ,చంచల్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ,హౌసింగ్ ఏఈ ,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేసిన ప్రభుత్వం

ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్నికల పేరుతో ప్రజా సమస్యల పట్టించుకోవడాన్ని గాలికి వదిలేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి విమర్శించారు. బుదవారం పవర్ పేట సీపీఎం ఆఫీసు లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అన్నారు. శుభ్రమైన మంచినీళ్లు లేక గిరిజనులు అతిసార వ్యాధులు, విష జ్వరాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ అంబులెన్సులు రన్నింగ్‌లో లేకపోవడం వల్ల సకాలంలో గిరిజన గూడెం ప్రజలకు వైద్యం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల బకాయి డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల పరిణామాలను వివరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్‌విడిప్రసాద్, పి.కిషోర్, ఆర్.లింగరాజు, జి.రాజు,ఎం. నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు జి.నరసింహారావు, కె.శ్రీనివాస్, పివి.రామకృష్ణ, బి.సోమయ్య, ఎం.జీవరత్నం, జి.వెంకట్రావు, టి.ముత్యాలమ్మ,యెన్.నరసింహ,ఏ.ఫ్రాన్సిస్,టి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కుంతీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ

యలమంచిలి,మేజర్ న్యూస్ : మండలంలో కొంతేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కుంతీ లక్ష్మీ నృసింహస్వామి జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. భక్తులు సతీ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మామిడిశెట్టి వీరవెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధులు 'పర్స'కు నివాళులు

నర్సాపురం,మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉద్యమ నిర్మాత ఉమ్మడి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలంగాణ పోరాట యోధులు పర్స సత్యనారాయణ వర్ధంతి సభను స్థానిక మీరా గ్రంథాలయంలో నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ పర్సా ఆయన జీవిత కాలాన్ని పీడిత ప్రజల కోసం కార్మిక వర్గ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిని గుర్తు చేశారు. రాష్ట్రస్థాయిలో అనేక పదవులు చేపట్టిన చాలా నిడంబరంగా నిజాయితీగా జీవించిన వ్యక్తి ఆదర్శమూర్తి పర్స సత్యనారాయణ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా చట్టసభల్లో కార్మికులు ప్రజల వాణిని వినిపించారన్నారు. నేటితరం కార్మిక ఉద్యమ ప్రజా నాయకులకి ఆయన ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము,నాయకులు పొగాకు నారాయణరావు, మహిళా నాయకులు కే వెంకటలక్ష్మి, ఝాన్సీ రాణి,శ్రీదేవి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన వైయస్ జగన్నాధపురం గ్రామములో సుందరగిరిపై భయం వ్యక్తిగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నృసింహ జయంతి సందర్భంగా మూలవిరాట్ నరసింహస్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకము, విశేష అర్చనలు లోకకళ్యాణార్థం మూల మంత్ర హోమం నిర్వహించారు.

పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని అరెస్టు చేయాలి

- టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అండ్రాజు డిమాండ్

కలిదిండి,మేజర్ న్యూస్ : వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అండ్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కలిదిండి మండలం మట్ట గుంట గ్రామంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ బూత్ 202లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో ప్రవేశించి ఈవీఎం మిషన్ ధ్వంసం చేసి తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఏజెంట్లను ఎన్నికల అధికారులను భయభ్రాంతులకు గురి చేశారని,ఆయనను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సంఘాని గంగాధర్ రావు, మాజీ డిసివైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, వాటాల దశరథ, తిరుమణి గోపాలకృష్ణ, పొన్నమండ పెంటయ్య, సంగాని వెంకట్రాజు, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోడపాటి బాబ్జి సేవలు మరువలేనివి

కొయ్యే మోషేన్‌రాజు

భీమవరం,మేజర్న్యూస్: వీర వాసరం మండలం మత్స్యపురి గ్రామాభివృద్ధికి బోడపాటి వెంకట కృష్ణయ్య నాయుడు (బాబ్జి) చేసిన సేవలు మరువలేనివని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు స్మరించారు. ఇటీవల బోడపాటి బాబ్జి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోడపాటి బాబ్జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బోడపాటి బాబ్జి కుమారుడు, సీనియర్ పాత్రికేయుడు రంగబాబును మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఓదార్చారు. ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

మార్టేరులో వేసవి శిక్షణా శిబిరం

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మార్టేరు శాఖా గ్రంథాలయంల నందు బుధవారం వేసవి శిక్షణా శిబిరం నందు విద్యార్థుని విద్యార్థులకు శ్లోకాలు, ఇంగ్లీష్ చెప్పడం జరిగిందని పిల్లలు సరదాగా చిత్రలేఖనంలు వేయడం చదరంగం పోటీలు నిర్వహించడం జరిగింది అని మార్టేరు గ్రంథాలయాధికారి పి.టి.యస్ .కుమార్ అన్నారు, విద్యార్థులకు శ్లోకాలు చిర్ల సూర్యనారాయణరెడ్డి, ఇంగ్లీష్ పి. సువర్ణ గౌరి నేర్పించడం జరిగినది. ఇరవై రెండు మంది పిల్లలు పాల్గొన్నారు. మానవత, రోటరీ శాఖ గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చినఅంతర్వేదిలో నృసింహ జయంతి వేడుకలు

పెనుమంట్ర,మేజర్ న్యూస్: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామంలో వేంచేసి చినఅంతర్వేదిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి జయంతి సందర్భంగా అభిషేకాలు, లక్ష పుష్పోత్సవము,తులసిపత్రి ,సుదర్శన హోమము,శాంతి కల్యాణం,విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పూజాది కార్యక్రమాలు శ్రీస్వామివారి ప్రధాన సేవకులు తోలేటి రాంబాబు,సుబ్బలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జోశ్యుల శ్రీను ,ఆశీష్ శర్మ,శ్రీనివాసుల వేణుగోపాలాచార్యుల వార్ల పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,పంచగ్రామ బ్రాహ్మణ సంఘ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిక్షణ శిభిరం

ఏలూరు,మేజర్ న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిభిరం (సమ్మర్ క్యాంప్) ను బుధవారం రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి ప్రారంభించారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న జి.కళ్యాణి (రిసోర్స్ పర్సన్) "జనరల్ అవేర్నెస్' జి.కె కు సంబంధించిన పుస్తకాలను 'స్టోరీ టెల్లింగ్'లో బొమ్మరిల్లు కథలు, పంచతంత్ర కథలను చదివించి కథల్లోని నీతిని చిన్నారుల చేత చెప్పించారు. అనంతరం కె.శంకర్ (రిసోర్సెస్ పర్సన్,డ్రాయింగ్ టీచర్) విద్యార్థులకు పలు రకాల డ్రాయింగ్‌లు వేసి శిక్షణను ఇచ్చారు. ప్రముఖ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు ఎండీ.ఖాజా (రిసోర్సెస్ పర్సన్) విద్యార్థులకు "హిందీ భాష" పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ శిబిరం కార్యక్రమాలను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది వి టి సందీప్ కుమార్, ఎండీ.ఎ.అస్లాం పాషా,రిసోర్సెస్ పర్సన్ లు,విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

24 నుండి జరిగే ఇంటర్,10 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఏలూరు,మేజర్న్యూస్ : జిల్లాలో ఇంటర్మీడియేట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే 24వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే,24వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు జరుగుతున్న దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఏలూరు అర్బన్ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్,తహశీల్దారు వివిఎస్ వివి కెవిఆర్ మురార్జీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్మీడియేట్ సప్లమెంటరీపరీక్షలకు సంబంధించి ఏలూరులోనారా యణజూనియర్ కాలేజి, గవర్నమెంట్ జూనియర్‌కాలేజి, సర్.సిఆర్.ఆర్. కాలేజి,శ్రీచైతన్య జూనియర్ కాలేజి, సెయింట్ థెరిస్సా మహిళా కాలేజి, ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజిలోను పరీక్షా కేంద్రాల్లో 144 సెక్షన్ పరీక్షలు ముగిసేవరకు అమల్లో ఉంటుందన్నారు.

10వ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించి ఏలూరులో ఎస్. ఈ.ఎస్.డి.ఎం.మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ఏలూరు, కస్తూరిబాయ్ మున్సిపల్ బాలికల హైస్కూల్ ఏలూరు, మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్ గాంధీనగర్,ఏలూరు, మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్ తూర్పువీధి ఏలూరు, జెయంజె (ఇంగ్లీషు మీడియం) హైస్కూల్ తంగెళ్లమూడి, జెడ్పి హైస్కూల్ సత్రంపాడు,సెయింట్ థెరిస్సా బాలికల హైస్కూల్ ఏలూరు, కెపిడిటి హైస్కూల్ అశోక్ నగర్, ఏలూరు, ఎఆర్ డిజికె నగరపాలక సంస్థ హైస్కూల్ లో జరుగుతాయని తహశీల్దారు వివిఎస్ వివి కెవిఆర్ మురార్జీ తెలిపారు.

జగన్ మళ్ళీ సిఎం కావాలని పెద్ద తిరుపతికి మోటార్ సైకిల్ యాత్ర

లింగపాలెం,మేజర్ న్యూస్: లింగపాలెం మండలం బోగోలు గ్రామ పంచాయతీకి చెందిన ఆచంట నాగేశ్వరరావు, సెనగవరపు నవీన్, పంది నాగరాజు అనేవారు ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని,పెద్ద తిరుపతిలో ప్రత్యేక పూజలు చేయుటకు మోటార్ సైకిల్ పై బయలుదేరారు. వీరాభిమానాన్ని చాటుకున్న వీరి ముగ్గురుకి బోగోలు పంచాయతీ సర్పంచ్ తాడేపల్లి శాంతారావు అభినందనలు తెలియజేశారు. వీరి ప్రయాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా సాగాలని భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు.